శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

తెలుగుదేశం పార్టీకి ఎంపీ
వేమిరెడ్డి భారీ విరాళం

నెల్లూరు రూరల్, మే 27, ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ తరపున సేకరించిన విరాళాలు పార్టీ కోసమే కాకుండా, పేదలు, పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఖర్చు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ సంక్షేమం కోసం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందించిన విరాళాన్ని మంగళవారం సీఎం చంద్రబాబు సభలో ప్రస్తావించారు. మహానాడు తొలిరోజు ప్రకటన చేయగానే స్పందించి రూ.17 కోట్లకు పైగా విరాళాలు అందించిన టీడీపీ నేతలను ఆయన అభినందించారు. పార్టీ పట్ల ప్రేమ ప్రజల పట్ల నిబద్ధతకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విరాళం నిదర్శనం. ఎంపీగా గెలిచినప్పటి నుంచి పార్టీకి మద్దతుగా నిలిచిన తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు విరాళామందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చెయండి

- స్వర్ణాల చెరువు ఒడ్డున సామూహిక యోగాంధ్ర కార్యక్రమం
- జిల్లా జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్

నెల్లూరు కలెక్టరేట్, మే 27, ప్రభాతవార్త పర్యాటక ప్రదేశమైన ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి గుడి వద్ద స్వర్ణాల చెరువు ఒడ్డున బుధవారం జరిగే సామూహిక యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కే .కార్తీక్ తెలిపారు. మంగళవారం ఆయన యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణపై జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు సామూహిక యోగా ఆంధ్ర కార్యక్రమం జరుగుతుందని, అధికారులు సిబ్బంది అందరూ ముందుగానే స్వర్ణాల చెరువు వద్దకు చేరుకుని సామూహిక యోగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. మునిసిపల్, టూరిజం, మెప్మా తదితర శాఖల అధికారులు అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. యోగాలో ఉత్సాహం చూపే వారందరినీ క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్టర్ అయ్యే విధంగా చూడాలని జిల్లా అధికారులకు జాయింట్ కలెక్టర్ సూచించారు.

వేడుకగా కామాక్షితాయి సన్నిధిలో ధ్వజ అవరోహణం

బుచ్చి మే 27 ప్రభాతవార్త జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో బ్రహ్మోత్సవాలు ముగింపు పురస్కరించుకొని ధ్వజ అవరోహణ కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు ధ్వజ అవరోహణ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి భక్తులకు కొడి ముద్ద పంపిణీ చేశారు. అమ్మవారి గ్రామోత్సవం కన్నుల పండుగగా జరిగింది. కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి, సేవా కమీటి చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, సేవా కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

కావలి ఎమ్మెల్యేని అభినందించిన సిఎం

కావలి, మే 27 ప్రభాతవార్త కడపలో మంగళవారం జరిగిన మహానాడులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలి ఎమ్మెల్యే దగుమాటిని భుజంతట్టి అభినందిం చారు. దీంతో ఎమ్మెల్యే దగుమాటి ఎంతో ఆనందంవ్యక్తం చేశారు. చంద్రబాబు దగ్గర తనకున్న గుర్తింపును ఎమ్మెల్యే చాటిచెప్పారు.

ర్యాలీని ప్రారంభించిన
వేమిరెడ్డి దంపతులు

కోవూరు, మే 27 ప్రభాతవార్త : కడపలో జరిగే మహానాడులో పాల్గొనేందుకు తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ర్యాలీని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు మంగళవారం కడపలోని విడిది కేంద్రం దగ్గర జెండా ఊపి ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి నేతలు, కార్యకర్తలు పసుపు జెండాలు చేతపట్టి ఈ ప్రాంతమంతా పసుపు మయం చేశారన్నారు. తొలిసారిగా ఈ మహానాడులో పాల్గొనే అవకాశం రావడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. నెల్లూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా రావడంతో ఈ విడిది కేంద్రం అంతా పెద్ద కోలాహలంగా మారింది. అంతకుముందు వేమిరెడ్డి దంపతులు టీడీపీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

సోమశిల నీటిమట్టం



అనంతసాగరం, మే 27 ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి162 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 43.653 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి 300 , పెన్నా డెల్టాకు 3000 , కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 94.994 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

ఎఫ్ పి ఓ ఆర్గనైజేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



అల్లూరు,మే 27,ప్రభాతవార్త: అల్లూరు మండల పరిధిలోని గోగులపల్లి పంచాయతీ చంద్రశేఖరపురంలో మంగళవారం ఏర్పాటుచేసిన ఎఫ్ పి ఓ ఆర్గనైజేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్ పి ఓ) లో రైతులందరూ ఒక గ్రూపుగా చేరడం వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు వ్యవసాయ శాఖ సహకారంతో నాణ్యమైన విత్తనాలు. పురుగు మందులు. తక్కువ వడ్డీకి బ్యాంకులు వద్ద నుండి రుణాలు. పండించిన అన్ని రకాల పంటలను మార్కెటింగ్ చేసుకొనుటకు అనుకూలంగా ఉంటుందని రాబోయే రోజుల్లో ఎఫ్ పి ఓ ల ద్వారా రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఎఫ్ పి ఓ లో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వ్యవసాయ శాఖ వారు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం సబ్సిడీపై రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. తూర్పు గోగులపల్లి పడమర గోగులపల్లి రైతులు చెరువు సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి. అల్లూరు తాసిల్దార్ లక్ష్మీనారాయణ. నెల్లూరు ఏడి. నర్సోజి. కావలి డివిజన్ వ్యవసాయ అధికారి నాగరాజు. ఎంపీడీవో రజనీకాంత్ ఈవోపీఆర్డి పెంచల వీరేంద్ర. అల్లూరు ఏవో వెంకటేశ్వర్లు. ఇరిగేషన్ ఏ ఈ సుధీర్. వ్యవసాయ శాఖ సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

యోగాంధ్ర-2025 పోటీలలో భాగస్వాములు కండి

- కమిషనర్ వై.ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్, మే 27 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో విజయవంతం చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆకాంక్షించారు. యోగాంధ్ర-2025 కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో కమిషనర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగాంధ్ర-2025 కార్యక్రమాల్లో భాగంగా, వార్డు, మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిల్లో యోగా పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. యోగా ఫర్ ఆల్ - గ్రాస్ రూట్స్ వెల్ నెస్ అంశంపై వార్డు స్థాయి పోటీలను మే 28 నుంచి మే 30 వరకు డివిజన్ల పరిధిలోని మున్సిపల్ పార్కులలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ పోటీలు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. వ్యక్తిగత ప్రదర్శనలలో భాగంగా ఆసన ప్రదర్శన, సూర్య నమస్కార చాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, ధ్యానం స్థైర్య పరీక్ష అంశాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి డివిజన్ లో పోటీలు నిర్వహించబడతాయని, పోటీల్లో పాల్గొనదలచిన వారు వారి వార్డ్ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కమిషనర్ తెలిపారు. ఎంపికైన విజేతలు జిల్లా స్థాయిలో, అనంతరం రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనవచ్చని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, యోగా మాస్టర్స్ రవీంద్ర, వెంకటసుబ్బయ్య, పద్మావతి, కావ్య , రేవతి పాల్గొన్నారు.

పేద విద్యార్థుల కోసం మంత్రి నారాయణ మహాసంకల్పం

- నెల్లూరు వీఆర్సీ స్కూల్‌లో జరుగుతున్న పనులను పర్యవేక్షించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరణి
- తండ్రి ఆశయాలకు అనుగుణంగా షరణి ముందడుగు
- స్కూల్ నిర్మాణ బాధ్యతలను తనకు అప్పచెప్పడంపై హర్షం వ్యక్తం చేసిన షరణి
- పీ -4 కింద స్కూల్లో చదివే 20మంది విద్యార్థులను దత్తత స్వీకరణ
- అదునాతన హంగులతో కార్పొరేట్ స్కూల్ తలదన్నేలా వీఆర్సీ హైస్కూల్ నూతన శోభగులు
- జూన్ 12నాటికి వీఆర్సీ హైస్కూల్ ప్రారంభానికి సర్వం సిద్ధం
- గడిచిన నాలుగు రోజులుగా నెల్లూరులోనే ఉండి వీఆర్సీ స్కూల్ పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి కుమార్తె షరణి

నెల్లూరు, మే27, ప్రభాతవార్త-వైద్యం పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మహా సంకల్పానికి శ్రీకారం చుట్టారని మంత్రి కుమార్తె పొంగూరు షరణి తెలియజేశారు. నెల్లూరు వీఆర్సీ హైస్కూల్లో శరవేగంగా సాగుతున్న ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ కుమార్తె షరణి మంగళవారం సాయంత్ర పరిశీలించారు. ప్లే గ్రౌండ్, డైనింగ్ హాల్ ఏర్పాట్లను పరిశీలించిన ఆమె పలు సూచనలు సలహాలు ఇచ్చారు. హైస్కూల్‌లోని ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ దగ్గరుండి సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడంతో పాటు విద్యార్థులకు అనుగుణంగా తరగతి గదులను తీర్చిదిద్దడంలో మంత్రి నారాయణ కుమార్తె షరణి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా పొంగూరు షరణీ మీడియాతో మాట్లాడుతూ జన్ 12న వీఆర్సీ హైస్కూల్ పున:ప్రారంభించాలని మా నాన్న నారాయణ సంకల్పించారని తెలిపారు. ఈ క్రమంలో ఎన్సీసీ పనులను వేగవంతంగా, నాణ్యతగా చేస్తుందని చెప్పారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఉప యుక్తమైన స్కూల్ నిర్మాణ బాధ్యతను మా నాన్న తనకు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలతో వీఆర్సీ స్కూల్‌ని తీర్చిదిద్దేందుకు గడిచిన నాలుగు రోజులుగా నెల్లూరులోనే ఉంటూ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నానని తెలియజేశారు. పేద పిల్లల కోసం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేపట్టిన మహా సంకల్పంలో భాగస్వామిని కావడం ఆనందంగా ఉందని పొంగూరు షరణి అన్నారు. వీఆర్సీలో మా నాన్న చదివే రోజుల్లో సౌకర్యాలు పెద్దగా లేవని, అయితే ఇప్పుడు దేశంలోనే రోల్ మోడల్‌గా నిలబెట్టేలా వీఆర్సీని సకల సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ స్కూల్ ద్వారా వేలాది మంది నిరుపేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించబోతున్నామని చెప్పారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా ట్రాన్స్‌పోర్ట్ భోజన వసతి కూడా ఉచితంగా ఇవ్వబోతున్నామని తెలియజేశారు. పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు హైడ్రో ఫోనిక్ టెక్నాలజీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కూల్‌లో చదివే వారిలో ఇరవై మంది విద్యార్థులను పీ-4 కింద తాను దత్తత తీసుకోనున్నట్లు మంత్రి కుమార్తె షరణి వెల్లడించారు. విద్యార్థులకు అన్ని రకాల ల్యాబ్‌లు, డాన్స్, మ్యూజిక్, డ్రాయింగ్, రూమ్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేమిరెడ్డి దంపతులను
అభినందించిన మంత్రి లోకేష్

నెల్లూరు రూరల్, మే 27, ప్రభాతవార్త నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ గారు ఆత్మీయంగా పలకరించారు. కడప సమీపంలో జరుగుతున్న మహానాడు సందర్భంగా వేమిరెడ్డి దంపతులను కలిసిన ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పార్టీకి ఇస్తున్న మద్దతుపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు...

రోడ్లపై పేరుకుపోయిన చెత్త

- పారిశుధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలి
- వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా చూడండి
- సంబంధిత పారిశుధ్య అధికారులకు ప్రజల విన్నపం

ఉలవపాడు, మే27, ప్రభాతవార్త మండల పరిధిలోని సైడు కాలువల నుండి తీసిన మురికి తీత చెత్త కుప్పలుగా పేరుకుపోయి ఉన్నాయి. గత కొద్ది రోజులుగా ఈ చెత్తను తొలగించకపోవడంతో స్థానికంగా దుర్గంధంపూరిత వాసనలు వెదజల్లుతున్నాయి. అంతే కాక ఈ చెత్త మూలంగా ఈగలు, దోమలు వృద్ధి చెంది స్థానికులు పలు రోగాల భారిన పడే అవకాశం కూడా ఉంది. ఇదే తరహాలో అనేక ప్రాంతాల్లో పారిశుధ్యం లోపించడం మూలంగా స్థానిక ప్రజలు చాలా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తను తరలించడంలో జాప్యం మూలంగా ప్రజలు పలు అంటు రోగాల భారిన పడే అవకాశం ఉంది. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో రోడ్ల పక్కనే చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోయినప్పటికి చెత్తను తొలగించడంలో సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. అసలే వర్షాకాలంలో వర్షాల మూలంగా పరిసర ప్రాంతాలన్నీ అపరిశుభ్రంగా తయారవడంతో పాటు స్థానికంగా ఉండే గుంతల్లో నిలిచి ఉన్న వర్షపు నీటి వల్ల ఈగలు, దోమలు వృద్ధి చెందుతాయి. దీనికి తోడు చెత్తను సకాలంలో తొలగించక పోవడంతో తీవ్రమైన దుర్వాసనలు వెదజల్లు దంతో పాటు, వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాద ముంది. అందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎక్కడ కూడా చెత్త పేరుకుపోకుండా ఏ రోజు కా రోజు చెత్తను తొలగించి, ప్రజలకు అంటు రోగాలు ప్రబలకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పలువురు స్థానికులు కోరారు. ముఖ్యంగా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలి, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుంచుకోవాలి, ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ విషయంపై ఉన్నతాధికారులు కూడా స్పందించి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు, మే 27 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళ వారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పూలంగి సేవను కనులపండువగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా హనుమాన్ చాలీసా భక్త బృందం వ్యవహరించింది. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

మహానాడుకు తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్ళు

ముత్తుకూరు, మే 26, ప్రభాతవార్త : కడపలో జరుగుతున్న మహానాడుకు ముత్తుకూరు మండలాధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో తెలు గుదేశం నాయకులు, కార్యకర్తలు మంగళ వారం తరలివెళ్లారు. ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు నిర్వహి ంచిన మహానాడు మూడు రోజుల పాటు జరుగుతుందని అన్నారు. మహానాడులో రాష్ట్రాభివృద్ధికి దిశా నిర్ధేశం చేసారని తెలిపారు. అలాగే టిడిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. మహానాడుకు తరలివెళ్లిన వారిలో నాయకులు మునిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, బులిగర్ల శ్రీనివాసులు, అక్కయ్యగారి ఏడుకొండలు, పల్లికొండ సీనయ్య, పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కొత్తపల్లి రమేష్ తదితరులు ఉన్నారు.

ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి, ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేయాలి

– ఏపీ రైతు సంఘం జిల్లా కారక్యదర్శి మూలే వెంగయ్య డిమాండ్

కందుకూరు, మే27, ప్రభాతవార్త : ప్రభుత్వమే ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి, పొగాకు రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలే వెంగయ్య ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కంద ుకూరు పొగాకు వేలం కేంద్రం 26,27 కేంద్రాల ను సందర్శించి రైతులతో మాట్లాడారు. జస్టీస్ స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల మేరకు పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేసి రైతులను ఆదుకోవాల్సి ఉంటే, ప్రభుత్వం తన బాధ్యతలను నుండి తప్పుకొని ప్రైవేటు సంస్థలకు పెద్ద పీట వేసి, రైతులను నట్టేట ముంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రైతులు వలేటి నరసింహం, రావూరి శ్రీను, కూనం బాల కోటేశ్వరరెడ్డి, ఈదర నరసింహారావు, చెంచు రామయ్య మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి ఎకరాకు రూ.2లక్షలు పెట్టుబడి పెట్టి పొగాకు ఉత్పత్తి చేస్తే, పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు. కేజీ 280 రూపాయలకు కొన్ని బేళ్ల వేస్తున్నారని, కానీ కొనుగోలు చేయబోయేసరికి, ఏదో ఒక కొర్రి పెట్టి నోబిడ్ చేస్తున్నారని, దీని వలన మేము తీవ్రంగా నష్టపోతు న్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రంగంలోకి దిగి పొగాకు రైతులను ఆదుకోవాలని, లేకుంటే పొగాకు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలే వెంగ య్య, గుడ్లూరు మండల కార్యదర్శి వర్ధినేని సిద్దయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఏ గౌస్, గుడ్లూరు ఉలవపాడు మండల కార్యదర్శులు, జి.వెంకటేశ్వర్లు, జీవీబీ కుమార్, ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు.

యోగాంధ్ర మండల స్థాయి శిక్షణ

ఉలవపాడు, మే27, ప్రభాతవార్త : అంతర్జాతీయ యోగా దినోత్సవం సం దర్భంగా శిక్షణా కార్యక్రమం ఉలవపాడు ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11గంటలకు ఏపీఎం ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయం, ఎంఈఓ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హైస్కూల్ నందు మూడు బ్యాచ్‌లుగా శిక్షణ ఇవ్వబడుతుందని ఎంపీడీఓ ఎన్.విజయ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎంపీడీఓ సమావేశం మందిరంలో ఉదయం 11గంటలకు జరిగే శిక్షణకు సచివాలయ సిబ్బం ది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, అందరూ మండల స్థాయి అధికారులు శిక్షణకు హాజరవ్వాలన్నారు. అలాగే ఉదయం 11గంటలకు వెలుగు కార్యాలయంలో జరిగే శిక్షణకు వీఓఏలు, సీసీలు, ఏపీఎంలు, ఉపాధి హామీ పథకం సిబ్బంది ఎఫ్ఏలు, టీఏలు, ఏపీవో హాజరవ్వాలన్నారు. అలాగే ఉదయం 11గంటలకు ఎంఈఓ ఆధ్వర్యంలో జరిగే శిక్షణకు అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, ఎంఈఓలు, కార్యాలయం సిబ్బంది హాజరు కావాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని తహశీల్దార్, మండల పరిషత్ అధికారి, ఉలవపాడు వారు పర్యవేక్షిస్తారని తెలిపారు.

మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు

వింజమూరు, మే27, ప్రభాతవార్త : వింజమూరు బీసీ కాలనీకి చెందిన మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కలిగిరి సీఐ పి.వెంకట్ నారాయణ తెలిపారు. బీసీ కాలనీకి చెందిన మైనర్ బాలిక బస్టాండ్ సెంటర్లో ఒక దుకాణంలో పని చేస్తుంది. సోమవారం యధావిధిగా షాపులోకి పనికి వెళ్లింది. షాపులో మా ఫ్రెండ్ ఇంటి దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిపోయింది. మధ్యాహ్నం బాలిక ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు బాలిక పని చేస్తున్న షాపు వద్దకు వెళ్లి అడగగా తన ఫ్రెండ్ ఇంటికి వెళ్లొస్తానని చెప్పి వెళ్లిందని చెప్పడంతో తల్లిదండ్రులు సాయంత్రం వరకు బాలిక ఆచూకీ కోసం వెతుకులాడి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంగపట్నంలో రీ సర్వేను పరిశీలించిన ఆర్డీఓ అనూష

ఇందుకూరుపేట, మే27, ప్రభాతవార్త : ఇందు కూరుపేట మండలంలోని గంగపట్నం గ్రామంలో భూముల రీ సర్వేను ఆర్డీఓ ఎస్ఎన్ అనూష మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రీ సర్వేలో రుజువు పత్రాలను చూపించి రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. గతంలో ఏదైనా తప్పులు ఉంటే సరి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, మండల సర్వే హరినాథ్, గ్రామ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ భూములలో కలప మాఫియా దొంగలు

ఉదయగిరి, మే27, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని తిరుమలపురం గ్రామంలోని 70 ఎకరాల అగ్రిగోల్డ్ భూముల్లో కొంత మంది అక్రమార్కులు జామాయిల్ చెట్లు నరికి తరలిం చేందుకు సిద్ధం చేశారు. విషయం తెలుసుకున్న అగ్రిగోల్డ్ సూపర్‌వైజర్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన ప్రాంతానికి చేరుకుని తరలించేందుకు జామాయిల్ మొద్దులతో సిద్ధంగా ఉన్న మూడు లారీలను అదుపులోకి తీసుకున్నారు. ఉదయగిరి మండలం నేలటూరుకు చెందిన ఇత్తడి శ్రీను చెట్లు నరికేందుకు పిలిపించారని ముఠా కూలీలు వాపోయారు. ఈ కూలీలు పామూరు మండలంలోని గ్రామాలకు చెందిన వారని, కూలీలను మూడు ఆటోలను స్టేషన్‌కు తరలించారు. నరికేందుకు తీసుకువచ్చిన మేస్త్రీ ఫోను స్విచ్చ ఆఫ్ చేసి ఉన్నాడని కూలీలు తెలిపారు.

కడపలో ఆర్యవైశ్యనేత తటవర్తికి పుట్టినరోజు వేడుకలు

కావలి, మే27 ప్రభాతవార్త : రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్, కావలి టిడిపి సీనియర్ నేత తటవర్తి వాసు పుట్టినరోజు వేడుకలు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కడపలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగుమాటి జన్మదిన కేక్‌ను వాసుకు తినిపించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పులివెందుల టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి పాల్గొన్నారు. తటవర్తి వాసు చేత జన్మదిన కేక్‌ను కటచేయించి దుశ్శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కడప మహానాడుకు తరలివెళ్లిన ఎమ్మెల్యే దగుమాటి, టిడిపి నేతలు

కావలి, మే27 ప్రభాతవార్త : కడపలో తెలుగుదేశంపార్టీ ప్రతిష్ఠాకరంగా చేపట్టిన మహానాడు మహోత్సవ సంబరాలకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి టిడిపి నేతలతో మంగళవారం భారీగా తరలివెళ్లారు. ఎంతో ప్రతిష్ఠాకరంగా ఎమ్మెల్యే దగుమాటి పలు వాహనాల్లో టిడిపి నేతలను కడపకు తీసుకువెళ్లారు. కావలి నియోజకవర్గంలోని టిడిపి నేతలకు అన్ని సౌకర్యాలు కల్పించి ఎమ్మెల్యే అందరి మన్నలను పొందారు.

కందుకూరు నుండి భారీగా తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

కందుకూరు, మే27, ప్రభాతవార్త : కడప గడపలో తెలుగుదేశం పార్టీ వైభవంగా నిర్వహిస్తున్న మహానాడులో తొలి రోజు మంగళవారం నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో కలిసి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సభా ప్రాంగణానికి చేరుకున్నారు. కందుకూరు పట్టణ రూరల్ మండలంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో తరలి వెళ్లారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామ మల్లేశ్వరరావు రూరల్ పార్టీ అధ్యక్షుడు నార్ని రోశయ్య, గుడ్లూరు పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, వేలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, ఉన్నం వీర స్వామి, వడ్డెళ్ళ రవిచంద్ర, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. లక్షలాదిగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో మహానాడు ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొందని యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ప్రసంగం ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నట్లు హాజరైన నాయకులు ఈ సందర్భంగా వారు తెలిపారు.

నోటీస్ బోర్డులో స్టాక్ వివరాలు తప్పనిసరి

కోవూరు మే 27 ప్రభాతవార్త : రేషన్ కార్డు దారులకు నిత్యావసర సరుకులు పంపీణి చేసే రేషన్ డీలర్లు ఏర్పాటు చేసే నోటీసు బోర్డులో తప్పనిసరిగా స్టాక్ వివరాలు సరుకుల ధరలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల శాఖ ఏఎస్ఓ అంకయ్య తెలిపారు.కోవూరు పట్టణ పరిధిలోని పలు రేషన్ షాపులను మంగళవారం సాయింత్రం ఆయన ఆఖస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతు ప్రతి డీలర్ షాపు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. షాపుకు సంబందించిన బోర్డు కూ డా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వృద్దులకుఇంటి దగ్గర రేషన్ పంపీణి చేసేలా డీలర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తహసిల్దారు నిర్మలానందబాబా డీలర్లకు పలు సూచనలు చేశా రు.ఈకార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిప్యూటి తహసిల్దారు బాలకోటమ్మ,రేషన్ డీలర్ అసోసియేషన్ నాయకులు కృష్ణారెడ్డి, కోటిలింగాలు,విఆర్ఓ శ్రీనివాసులురెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రతకోసమే సిపిఎం సమైక్యతాయాత్రలు

కావలి, మే27 ప్రభాతవార్త సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా కావలి పట్టణంలో మంగళవారం సమైక్యతాయాత్ర ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన కా వలి ఏరియా వైద్యశాల నుం చి ప్రారంభమై కోర్టుసెంటర్, కూరగాయల మార్కెట్ సెం టర్, ఉదయగిరి బ్రిడ్జిసెంటర్ వరకు చేరుకుంది. ఈ ర్యాలీ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ దేశసమగ్రతకోసమే సిపిఎం సమైక్యతాయాత్రలు చేపట్టిందన్నారు. కాశ్మీర్‌లో పహల్గామ్‌లో పర్యాటకులపై తీవ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది చనిపోయారన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. వారిలో కావలి పట్టణానికి చెందిన స్వర్గీయ సోమిశెట్టి మధుసూధన్‌రావు కూడా ఉన్నారన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వాలు అండగా నిలవాలన్నారు. కాల్పులు జరిపిన తీవ్రవాదులను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క తీవ్రవాదిని కూడా పట్టుకున్న సందర్భం లేదన్నారు. పాకిస్తాన్‌పై భారత్ యుద్ధం చేస్తుంటే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధం విరమించాలని కోరడంతో భారతప్రభుత్వం విరమించిందన్నారు. భారతదేశంపై అమెరికా అధ్యక్షుడి పెత్తనం ఏమిటని ఆయన ప్రశ్నించారు. యుద్ధంచేసి ఏమి సాధించారని విమర్శించారు. ఏమీ సాధించకపోగా దానిని కప్పిపుచ్చుకునేందుకు బిజెపిపార్టీ తిరంగా యాత్రలు జరుపుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశంపార్టీ, జనసేనపార్టీలు మద్దతు ఇవ్వడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.పుల్లయ్య, సిపిఎంపార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు ఎస్.వెంకయ్య, పసుపులేటి తిరుపాలు, వై.కృష్ణమోహన్, డి.కృష్ణయ్య, మేడా వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు ఎస్.మధు, ఎం.రమణయ్య, ఎస్‌కె.మస్తాన్, బి.రమణయ్య, మహిళానాయకులు ఎం.శైలజ, ఎం.మల్లీశ్వరి, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఆటలు పోటీలు : లైబ్రేరియన్ కె. రాజేశ్వరి

కొడవలూరు, మే 27, ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఉన్న గ్రం థాలయంలో వివిధ రకాల ఆటల పోటీలు సందర్భంగా విద్యార్థులకు క్విజ్ ఆటల పోటీలు విద్యార్థిని, వి ద్యార్థులకు లైబ్రేరియన్ కె. రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఆటలు పోటీ ల్లో మొదటి బహుమతి ఆయన్ టీం, రెండవ బహుమతి ఆసిఫా బేగం టీం, మూడవ బహుమతి దాత్రేష్ టీం విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిడిపిఒ

అనంతసాగరం, మే27, ప్రభాతవార్త: మండలం శంకరనగరంలో బుధవారం కిశోరవికాసం-వేసవి శిక్షణా తరగతులను నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సుప్రజ, విజయలక్ష్మిల ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమానికి అనంత సా గరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం. పద్మావతి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 8నుండి నిర్వ హిస్తున్న కిశోరవికాసం-వేసవి శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా కిశోరబాలికలకు సైబ ర్‌నేరాలు-అన్‌లైన్ భద్రత పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. కిశోరబాలికలు ఇటీవల ఆన్‌లైన్ ద్వారా అనేక మోసాలు జరుగుతున్నాయని వాటి వల్ల అనేక మంది నగదును నష్టపోయా రన్నారు. అంతేగాక యువతులను ఆన్‌లైన్‌లో మాయ మాటలు చెప్పి మంచి మాట్లాడుతూ వారిని ట్రాప్ చేస్తున్నారని ఆ విషయాల గురించి తెలుసుకోవాలన్నారు. వారితో మాట్లాడుతూ ఇంట్లోవారి అకౌంట్ నెంబ ర్లు , నగదు వివరాలను తెలుసుకొని వారిని మోసం చేస్తున్నారన్నారు. కావున యువతులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో కిశోరబాలికలకు ఈవిషయాల పట్ల అవగాహన కల్పించి మోసాలకు గురికాకుండా కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో యాక్టివ్ సూపర్‌వైజర్ జి.నాగమణి, కిశోరబాలికలు, హెల్పర్లు, మహిళలు పాల్గొన్నారు. మహిళలు, హెల్పర్లు పాల్గొన్నారు.

పాతదేవరాయపల్లిలో అవగాహనా సదస్సు

అనంతసాగరం, మే27,ప్రభాతవార్త: మండలంలోని పాతదేవరాయపల్లిలో బుధవారం కిశోరవికాసంలో భా గంగా సైబర్ నేరాలు-ఆన్‌లైన్ భద్రతపై కిశోరబాలికలకు అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శారద హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోరబాలికలు ఆన్‌లైన్ ద్వారా జరిగే సైబర్‌నేరాల గురించి అవగాహన పెంచుకొని మోసపో కుండాఉండాలన్నారు.కావున కిశోరబాలికలు సైబర్ నేరా లపట్లఅవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో కిశోరబాలికలు, హెల్పర్లు, మహిళలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

కందుకూరు, మే27, ప్రభాతవార్త పందలపాడు గ్రామ సచివాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర వికాసంలో భాగంగా సైబర్ నేరా లు, దైనందిన జీవనంలో యోగా యొక్క ప్రాధాన్యత మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మహిళా పోలీసు గుండ్ల గిరిజ గ్రామ సచివాయలం పరిధిలోని గ్రామ ప్రజలకు సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు విరివిగా జరుగుతున్నాయని దీని గురించి అం దరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఏదైనా తెలియని నంబర్ల నుంచి గానీ, తెలియని వ్యక్తుల నుంచి ఫోన్‌లు వచ్చినప్పుడు స్పందించవద్దని, ఎలాంటి ఓటీపీలు చెప్పవద్దని తెలిపారు. అంతే కాకుండా మీ యొక్క ఆధార్ నెంబరు, పాన్ నెంబరును ఎలాంటి యాప్‌లో ఎంటర్ చేయవద్దని చెప్పారు. సైబర్ నేరాల ద్వారా కోట్ల రూపాయలు నష్టం జరుగుతున్న విషయం అందరూ తెలుసుకోవాలన్నారు. అంతే కాకుండా ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో దైనందిన జీవితంలో యోగ ప్రాధాన్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని చెప్పారు. యోగ వలన మనసు ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. కావున ఈ ఉరుకుల పరుగుల జీవితంలో అందరూ మనసు శారీరక ఆరోగ్యం కోసం యోగా చేయాలని కోరారు. వరల్డ్ విజన్ మేనేజర్ యేసయ్య, పంచాయతీ సెక్రటరీ సీహెచ్ స్వప్న, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జూన్ నెల నుంచి రేషన్ బియ్యం వాహనాలు బంద్

తోటపల్లిగూడూరు, మే27, ప్రభాతవార్త జూన్ 1వ తేదీ నుండి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందజేస్తున్న వాహ నాలను నిలిపివేస్తున్నట్లు తోట పల్లిగూడూరు ఇన్‌ఛార్జీ ఎమ్మా ర్వో కృష్ణ ప్రసాద్ రేషన్ షాపు డీలర్లకు తెలిపారు. మంగ శవారం తోటపల్లిగూడూ రు మండలం తహశీల్దార్ కార్యాల యంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మండలం లోని స్టోర్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పాత పద్ధతిలోనే రేషన్ షాపు డీలర్ల అందరూ రేషన్ తమ ఇంటి వద్ద నుంచి గ్రామస్తులకు ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే 1వ తేదీ నుంచి 15వ తేదీ లోపల అందరూ రేషన్ తీసుకునే విధంగా డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సరుకులు అందుకోవాలని ఆయన తెలిపారు. ఇక మీదట జూన్ 1వ తేదీ నుంచి వాహనాల్లో సరుకులు వెళ్లేది లేదని ఆయన గుర్తు చేశారు. స్టోర్ డీలర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా ఎప్పటికప్పుడు డీడీలు కట్టి క్రమ పద్ధతిలో సరుకులు తెచ్చి స్టోర్ డీలర్లు అందరూ ప్రజలకి అందుబాటులో ఉండాలని రేషన్ షాపు డీలర్లకు గట్టి సూచనలు చేశారు. ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ మాత్రం అలసత్వం లేకుండా అందరికి అందుబాటులో ఉండే విధంగా రేషన్ షాపు డీలర్లు చూసుకోవాలని ఆయన డీలర్లను కోరారు. ముఖ్యంగా ఇప్పటికే కొన్ని గ్రామాల నుంచి రేషన్ షాపు డీలర్లపై కంప్లైంట్ వస్తున్నాయని, అలా లేకుండా డీలర్లు ప్రజలకు సహకరించి ప్రభుత్వం అందించే సరుకులను పూర్తిస్థాయిలో ప్రజలకు ఇవ్వాలని తహశీల్దార్ డీలర్లకు సూచించారు. ఇక మీదట గ్రామాల నుంచి ఎవరు మీదైనా కంప్లైంట్ వస్తే ఆ డీలర్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అది గమనించి డీలర్లు జాగ్రత్తగా ప్రజలకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శివయ్య, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది మండలంలోని రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు 10వ వర్ధంతి

ఉదయగిరి, మే 27 ప్రభాతవార్త 28వ తేదీ బుధవారం ఉదయ గిరిలోని వేణు నర్సింగ్ హో మ్‌లో ఉదయం 11గంటలకు జనవిజ్ఞాన వేదిక వ్యవ స్థాపకులు సారా వ్యతిరేక ఉద్యమ నిర్వాహకులు అక్షరాస్యత ఉద్యమం నా యకులు నెల్లూరు హాస్పిటల్ వ్యవ స్థాపకులు అయినా కి.శే డాక్టర్ విజయ కుమార్ పదో వర్ధంతి సందర్భంగా సంతాప సభ ఉదయం 11గంటలకు జరుగుతుందని ఈ సంతాప సభలో డాక్టర్ విజయ కుమార్ అభిమానులు, జనవిజ్ఞాన వేదిక నాయకులు, కార్యకర్తలు వివిధ స్వచ్ఛంద సంస్థల నాయ కులు, సామాజిక కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కే.వేణుగోపాల్, ఉదయగిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు పాల్గొంటారని జనవిజ్ఞాన వేదిక ఉదయగిరి మండల శాఖ అధ్యక్షులు షేక్‌గాజుల మున్నా, కార్యదర్శి మహమ్మద్ అలీ, కోశాధికారి సురేష్ కుమార్ తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో చెన్నవరపాడు వాసి మృతి

సంగం మే 27 ప్రభాతవార్త రోడ్డు ప్రమాదంలో సంగం మండలం చెన్నవరపాడుకి చెందిన గొల్లపల్లి శ్రీనివాసులు అనే వ్యక్తి గా గుర్తింపు. కోలగట్ల- వాసిలీ మధ్యలో పెట్రోల్ బంకు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొంది.ఈ సంఘటనలో వ్యక్తి అక్కడిక్కడే మృతి. మృతి చెందిన వ్యక్తి సంగం మండలం చెన్నవరపాడుకు చెందిన శ్రీనివాసులుగా గుర్తింపు. ఆత్మకూరు ఎస్ఐ జిలానీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు

బిట్రగుంట మే 27 ప్రభాతవార్త : బోగోలు మండలంలోని అన్ని గిరిజన ప్రాంతాలలో జూన్ 2 నుండి 8 తేదీ వరకు ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక ఆధార్ క్యాంపులు చేపట్టనున్నట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ మేరకు మంగళవారం విలేకరులకు ఈ విషయాన్ని తెలిపారు. చిన్నపిల్లలు పెద్దవారి వరకు గిరిజన ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నమని చెప్పారు.

యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు చేపట్టాలి

వింజమూరు, మే27, ప్రభాతవార్త : అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 11 పురస్కరించుకుని యోగాను మరింత విస్తృంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు త్వరితగతిన చేపట్టాలని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ యోగా అనేది మానసిక ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యాన్ని అందిస్తుందని, కనుక ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 కోసం దార్శనిక రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యం, సంపద ఆనందాన్ని పొందేలా చేయడమే యోగా లక్ష్యం నేటి అనేక సవాళ్లకు యోగ సరైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. ఒత్తిడిని తగ్గించడానికి, ఉత్పాదకతను పెంచడానికి ప్రతి ఒక్కరూ ప్రాణాయామం ఆసనాలు ధ్యానం అలవాటు చేసుకుని ప్రతి రోజు ఒక గంట కేటాయించాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం కూడా యోగాను పాఠశాల సిలబస్ లో కూడా చేర్చాలని ప్రయత్నం చేస్తుందన్నారు. మండల కేంద్రాలలో గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో యోగ అభ్యసన కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి యోగాపై అవగాహన కల్పించడంతో పాటు ప్రతి ఒక్కరి యోగాంధ్ర యాప్‌లో రిజిస్ట్రేషన్ పక్రియ చేపట్టాలని సూచించారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు నమోదు కావాలన్నారు. అందులో భాగంగానే మండల స్థాయిలో 16,576 మందిని రిజిస్టర్ చేయాలని ఉండగా ఇప్పటి వరకు రెండు వేల ఒక వంద మంది మాత్రమే రిజిస్ట్రేషన్ అయ్యాయని మిగిలిన లక్ష్యాన్ని కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం లక్ష్యాన్ని సాధించాలన్నారు. యోగాంధ్ర యాప్‌కు వారి రిజిస్ట్రేషన్ చేయవచ్చు అన్నారు. ప్రజల్లో స్వయంగా రిజిస్ట్రేషన్ అయ్యేటప్పుడు ఓటీపీలు అవసరం లేదన్నారు. వెబ్ లింక్‌లో కంటే మొబైల్ యాప్‌లో సులభంగా రిజిస్ట్రేషన్లు చేయవచ్చని తెలిపారు. అన్ని గ్రామాలలో అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బంది ఉంటారని వారి ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అన్ని సచివాలయాలలో నిర్ధేశించిన రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు బుక్కాపురం 192, చాకలకొండ 96, గున్నమడుగు 195, కాటేపల్లి 46, శంకవరం 146, ఊటుకూరు 173, వింజమూరు 1345, వింజమూరు 2353, వింజమూరు మూడు 257, వింజమూరు 4239, వింజమూరు 5150 వంతున 2192 రిజిస్ట్రేషన్లు మాత్రమే చేశారని మొత్తం 16,576 రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా మిగిలినవి వెంటనే చేయాలన్నారు. ముగ్గురు మాస్టర్ ట్రైనీలు జిల్లాలో శిక్షణ పొందారని వారు మండలంలో 150 మందికి శిక్షణ ఇవ్వనున్నారు. సచివాలయ, క్షేత్ర సహాయకులు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతర గుర్తింపు ఉన్న ఉద్యోగ సిబ్బంది యోగాసనాలు గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాణాయామము ధ్యానము ఆసనాలు వీటి గురించి శిక్షణ పొందిన తరువాత గ్రామాలలో ఉన్న ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించి వారికి శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు. మండలంలో ట్రైనీలకు ఈ శిక్షణ మూడు దశలుగా ఉంటుందన్నారు. శిక్షణ పొందిన వారు రెండవ తేదీ నుండి సచివాలయ పరిధిలోని ప్రజలకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అలాగే శిక్షణ ఇచ్చిన తర్వాత పోటీలను నిర్వహించాలన్నారు. గ్రామ స్థాయిలో విజేతలైన వారు మండల స్థాయిలో మండల స్థాయిలో విజేతలైన వారు జిల్లా స్థాయిలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఈ పోటీలు సోలో యోగ ధ్యానము ప్రాణాయామము సూర్య నమస్కారాలు అనే నాలుగు అంశాలపై ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొన్న వారి పేర్లు ఆధార్ నంబర్లు సేకరించి ఫొటోలు తీయాలన్నారు. కావున ప్రతి ఒక్కరూ నిర్ధేశించిన లక్ష్యాన్ని తప్పక పూర్తి చేయాలని తెలిపారు. ఈవోపీఆర్డీ గోపి శ్రీనివాస్ అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మహానాడుకు తరలిన దేశం నేతలు

వింజమూరు, మే27, ప్రభాతవార్త : కడప జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు మహోత్సవాలకు వింజమూరు నుండి తెలుగుదేశం నేతలు పలు వాహనాలలో తరలి వెళ్లారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి వీరు బయలుదేరారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు జిల్లా తెలుగుదేశం క్యానిర్వహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు జై తెలుగుదేశం జై చంద్రబాబు జై కాకర్ల సురేష్ అంటూ నినాదాలతో బయలుదేరారు. మహానాడు కార్యక్రమం మూడు రోజులుగా జరుగుతుందని మొదటి రోజు ప్రజాప్రతినిధులతో సమావేశం, రెండవ రోజు తీర్మాణాలు, మూడవ రోజు బహిరంగ సభ ఉంటుందన్నారు. కావున మొదటి రోజు కార్యక్రమాన్ని అత్యుత్సాహంతో పసుపు జెండాలతో కళకళలాడుతూ ఆనందోత్సాహాలతో బయలుదేరారు. చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ చల్లా శ్రీనివాసులు యాదవ్ కోడూరు నాగిరెడ్డి గురజాల వాసు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్ నాయుడు, నీలం పెరుమల్లు దిద్దిగుంట శ్రీనివాసులురెడ్డి, ఆరుకొండ శ్రీనివాసులు, బాష్యం ఎరుకల నాయుడు, జి.మాధవ, డబ్బుకొట్టి హరిబాబు, సానా శివకుమార్, ఆర్.మాలకొండారెడ్డి, జ్యోతి మహేంద్ర, తెలదాల శ్రీనివాసులు, డి.మణిరత్నం, తాళ్లూరి రమణయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

కోవూరు, మే 27 ప్రభాతవార్త : కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తర్చి దిద్దేలా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరు మండలం లక్ష్మీపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగ కవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రీ ప్రైమరీ పాఠశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిం దని, దానిని తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాల్లో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు, కేంద్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న ప్రతి చిన్నారి యొక్క బరువు, ఎత్తులను ప్రతి నెల 10వ తేది లోగా ఖచ్చితంగా తూచి ఆన్‌లైన్ యాప్‌లలో నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

బీదకు మహానాడు కిట్ అందజేత

కోవూరు, మే 27 ప్రభాతవార్త : కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో ఏర్పాటు చేసిన నెల్లూరు పార్లమెంట్ ప్రతినిధులు నమోదు కేంద్రంలో మంగళవారం శాసనమండలి సభ్యులు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తన పేరు నమోదు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్య దర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి చేతుల మీదు గా మహానాడు కిట్‌ను అందుకున్నారు. ఈ కార్య క్ర మంలో జిల్లా నుంచి వచ్చిన పలువురు నేతలు ఉన్నారు.

ఆర్‌టిసి బస్టాండ్ మరమ్మత్తు పనులు వేగవంతం

జలదంకి,మే27,ప్రభాతవార్త: జలదంకి ఆర్‌టిసి బస్టాండ్ పూర్వవైభవం దిశగ అదికారులు తగుచర్యలు వేగంగ తీసుకుంటున్నారు. ఆర్‌టిసి జోనల్‌చైర్మన్ సురేష్‌రెడ్డి ఆదేశాలతో కావలి ఆర్‌టిసి డిపోమేనేజర్ శ్రీనివాసరావు దీనిపై ప్రత్యేకదృష్టిపెట్టి అడుగులు వేస్తున్నారు. ఫలలితంగ ఎపుడూ ఆటోలతో కిక్కిరిసి వుండి రాజకీయ నాయకుల ప్లెక్సీలతో నిండివుండే జలదంకి బస్టాండ్ ప్రస్తుతం అవేవి లేకుండ ప్రయాణీకులతో దర్శనమిస్తుంది. దానికితోడు స్వీపర్‌ను నియమించి పరిశుభ్రత నెలకొనేల చేశారు. అంతేకాకుండ బస్టాండ్‌కు వెల్లలువేసి చూడముచ్చటగ తీర్చిదిద్దారు. ఇక మరుగుదొడ్లు తదితరాలపై దృష్టిమరల్చి ప్రయాణీకులకు సౌకర్యంగ వుండేటట్లు చేసి బస్సులు బస్టాండ్ లోపలికి వచ్చి ప్రయాణీకులను ఎక్కించుకొని పోయే విదంగ చర్యలు తీసుకుంటామని కావలిడిపో మేనేజర్ శ్రీనివాసరావు ప్రకటించి వున్నారు. ఆక్రమంలోనే మరమ్మత్తు పనులు వంటివని శుభవార్త ఆయన చెప్పివున్న నేపద్యంలో స్థానికులతోపాటు పలు గ్రామాల ప్రయాణీకులు ఆనందం వ్యక్తంచేస్తు ఇది మంచి పరిణామంగ కొనియాడుతున్నారు.

పశు కిసాన్ క్రెడిట్ కార్డులపై రైతులకు అవగాహన పెంచాలి

కోవూరు, మే 27 ప్రభాతవార్త : కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, విడవలూరు మండలాల్లో పశు కిసాన్ క్రెడిట్ కార్డులపై భూమి లేని పాడి రైతుల్లో అవగాహన కల్పించేలా పశు వైద్యులు, పశు సహాయకులు తగు చొరవ తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో మంగళవారం సబ్ డివిజన్ పరిధిలోని రెండు మండలాలకు సంబంధించిన పశు వైద్యులు, పశు సహాయకులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల్లో భూమి లేని రైతులను గుర్తించి అటువంటి వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. దీని ప్రకారం ఈ రెండు మండలాల్లో పాడి రైతులుగా ఉండి పాడి పశువులు కలిగి ఉండి భూములు లేని రైతు వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై పాడి రైతులకు మరింత అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులకు సంబంధించిన టీకాలు కూడా పాడి పశువులకు వేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ వాణి శంకర్, డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి సాల్మన్, పశు సహాయకులు ఉన్నారు.

మహానాడుకు తరలిన సంగం టిడిపి నేతలు

సంగం మే 27 ప్రభాతవార్త : కడపలో జరిగే మహానాడుకు సంగం మండలం నుండి మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలో పెద్దఎత్తున నాయకులు కడపకు తరలి వెళ్లారు. దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపు మేరకు మహానాడుకు తరలినట్లు బాణా శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, గుండ్లపల్లి శ్రీనివాసులుయాదవ్ , సూరా శ్రీనివాసులురెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి, మెట్టు విజయకృష్ణారెడ్డి, ఉక్కాల శ్రీనివాసులు, జెండాదిబ్బ నాయకులు కంచర్ల నారాయణనాయుడు, నరేష్‌నాయుడు, మర్రిపాడు నాయకులు భీమేశ్వర్‌రెడ్డి, మాగం గిరి, తలుపూరుపాడు బాబు,పలువురు టిడిపినాయకులు తరలి వెళ్లారు.

కావలిలో మాత రమాబాయి వర్ధంతి

కావలిరూరల్, మే27 ప్రభాతవార్త : భారతరత్న, భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కావలి తుమ్మలపెంట రోడ్డులోని పాఠశాల ఆవరణంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాత రమాబాయి విగ్రహాలకు మంగళవారం పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఆదర్శమహిళ మాత రమాబాయి అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు అన్ని విధాలా సహకరిస్తూ అందరి మన్నలను పొందారన్నారు. ఆమె మహిళలకు స్ఫూర్తిగా నిలిచారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనపదం ఫౌండేషన్ బాధ్యులు, డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్, మాతా రమాబాయి విగ్రహదాత పూజల జయప్రకాష్ (జెపి), లాయర్ ఎల్లంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మోటారుబైక్ ఢీకొని తిరుపతమ్మ మృతి

కావలిరూరల్, మే27 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోసూరు తిరుపతమ్మ(55) మోటారుసైకిల్ ఢీకొని మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోసూరు తిరుపతమ్మ ఈ నెల 24వ తేదీ ఉదయం తన ఇంటివద్ద నుండి అంగడికి నడుచుకుంటూ వెళుతుండగా ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన కొమ్మన శివకుమార్ తన మోటారుసైకిల్‌పై అతివేగంగా అజాగ్రత్తగా హారన్ కొట్టకుండా వచ్చి నడిచి వెళుతున్న తిరుపతమ్మను ఢీకొనగా ఈ ప్రమాదంలో తిరుపతమ్మకు బలమైన గాయాలు తగలడం జరిగిందని తెలియచేశారు. తిరుపతమ్మను చికిత్స నిమిత్తం కావలిలోని డాక్టర్ ఆనంద్ హాస్పిటల్‌కు అక్కడినుండి నుండి మెరుగైన చికిత్సకోసం నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌కు తిరిగి అక్కడినుంచి చెన్నైలోని బ్రెయిన్ అండ్ స్పైన్ హాస్పిటల్‌కు అక్కడి నుండి ఈ నెల 26వ తేది నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు తెలియచేశారు. తిరుపతమ్మ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు తెలియచేశారు. తిరుపతమ్మ పెద్ద కుమారుడైన వెంకట్రావు ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కావలి ఆర్‌టిసి డిపోకు రాష్ట్రస్థాయి ఇంధనసామర్థ్యం అవార్డు

కావలిరూరల్, మే27 ప్రభాతవార్త : కావలి ఆర్‌టిసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు నేతృత్వంలో సిబ్బంది కావలి డిపోకు ఎపియస్‌ఆర్‌టిసి వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఇంధనసామర్థ్యం అవార్డు సాధించారని జిల్లా ప్రజారవాణ అధికారి తెలియ చేశారు. కావలి డిపో గ్యారేజ్‌నందు మంగళవారం నందు జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును డిపో మేనేజర్ శ్రీనివాసులుకు అందచేయడం జరిగింది. ఈ సంద ర్భంగా మురళిబాబు మాట్లాడారు. 2024-25 సంవత్సరంకు గాను కావలి డిపోకు నిర్దేశించిన ఇంధ నపొదుపు (కెఎంపిఎల్) లక్ష్యాన్ని సాధించి ఈ అవార్డును అందుకున్నారని తెలియచేశారు. ఈ అవార్డు సాధ నలో డిపో మేనేజర్, సూపర్‌వైజర్‌ల ప్రేరణ, డ్రైవర్ల మరియు గ్యారేజ్ సిబ్బంది కృషి అభినందనీయమని తెలియచేశారు. కావలి డిపో జిల్లాలోనే మిగిలిన డిపోలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలియచేశారు. 2025-26 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు సిబ్బంది కృషిచేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఎస్‌కె.ఖాజామొహిద్దీన్, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఎం.కల్పన, కెయంపియల్ మెకానిక్ పాండురంగారావు, ట్రాఫిక్ మరియు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

కాకాణి కుటుంబ సభ్యులకు ఆనం అరుణమ్మ పరామర్శ

నెల్లూరు కలెక్టరేట్, మే 27, ప్రభాతవార్త : కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ. నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ కుమార్ రెడ్డి నెల్లూరు నగరంలోని కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసం వెళ్లి కాకాణి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మానవత్వం చాటుకుంటున్న నిర్మల్ కుమార్

నెల్లూరు రూరల్, మే 27, ప్రభాతవార్త : దీర్ఘకాల వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు తన వంతు సాయంగా స్టేటస్ నిర్మల్ కుమార్ అపన్నహస్తం అందిస్తున్నారు. మంగళవారం నెల్లూరు రూరల్ వనంతో సెంటర్లో ఉన్న అబైడింగ్ హోప్ ట్రస్ట్, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 300 మంది పేద బాల బాలికలకు కొండాయపాలెంలోని ట్రస్ట్ కార్యాలయము నందు పౌష్టిక ఆహారం అందించారు. మానవ సేవయే మాధవ సేవ అని, పేదవారికి సహాయం చేయడం మంచిదని, రాబోవు మాసంలో క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు కూడా న్యూట్రిషన్ ఫుడ్ కిట్స్ ఇస్తామని ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ టైటస్ నిర్మల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి డా.ఉష కిరణ్, అసిస్టెంట్ కమీషనర్ కస్టమ్స్ముఖ్య అతిథులుగా హాజరైనారు. వీరు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము అని అన్నారు. టైటస్ నిర్మల్ కుమార్ మొదట్లో 20 మందితో ప్రారంభించిన ఈ కార్యక్రమం 5సంవత్సరాలలో 300 మందికి చేరుకోవడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమానికి సాఫ్టువేర్ ఇంజనీర్స్ రాజు, ప్రతూష, జయప్రకాష్, డా. డేవిడ్ లివింగ్స్టోనే, క్రాంతి, రూత్ బినోమి, సిస్టర్ రమ, మరియమ్మ, బాబు, విలియమ్స్ ,సునంద, కవిత, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నుండి 10 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రభుత్వ అనుమతి లేని ట్రెజరీ సంఘ ఎన్నికలు చెల్లవు

నెల్లూరు కలెక్టరేట్, మే 27, ప్రభాతవార్త : ఆదివారం విజయవాడలోని ఏపీ ఎన్ జి ఓ భవనంలో నిర్వహించిన ట్రెజరీ సంఘ ఎన్నికలు రోసా నియమావళికు విరుద్ధంగా, ప్రభుత్వ అనుమతి లేకుండా జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. రవి కుమార్ తెలిపారు. ఈ ఎన్నికలు చట్టబద్ధంగా అమోదయోగ్యం కావు అని ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘం గరిష్టంగా మూడు సంవత్సరాలపాటు మాత్రమే చట్టబద్ధంగా కొనసాగుతుందని. తరువాతి కాలంలో కార్యకలాపాలు కొనసాగించాలంటే, ప్రభుత్వ మినహాయింపు ఉత్తర్వులు తప్పనిసరి అని ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. రవి కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

1న యాదవ విద్యార్థులకు నగదు పురస్కారాలు

ఆత్మకూరు,మే27,ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలో రాష్ట్ర యాదవ ఉద్యోగ సంఘం ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో 'యాప' సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుర్రం నాగేశ్వరరావ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు తమ సంఘం ఆధ్వర్యంలో 2025సంవత్సరంలో 10వ తరగతి పరిక్షలు రాసి 470మార్కులకు పైగా వచ్చిన యాద విద్యార్థులకు ప్రతిభా పురస్కార నగదు బహుమతిని జూన్1న నెల్లూరులోని కొండయ్యపాళెం గేటువద్దనున్న యాదవ భవనంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు అందిస్తామన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గృహనిర్మాణ సమాచార శాఖామంత్రి గొలుసు పార్థసారధి ,సంఘ పెద్దలు పాల్గొంటారన్నారు. ఈ నగదు బహుమతి అందుకునేందుకు 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో 470పైగా మార్కులు సాధించిన ఉమ్మడి జిల్లాలకు చెందిన యాదవ విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. తమ పేర్లును నమోదు చేసుకోవడానికి పీలం సురేష్‌బాబు 9705800794 నెంబర్‌కు కానీ, కటారి సుధాకర్ 9573105305 నెంబర్‌కు గాని ఫోన్ చేసి తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో యాప సభ్యులు కటారి సుధాకర్ యాదవ్, గాలిబోయిన అయ్యన్న యాదవ్, దేవరాల వెంకటరమణ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరులో యోగ ఆంధ్ర కార్యక్రమం



అల్లూరు,మే 27, ప్రభాతవార్త: అల్లూరు సచివాలయం ఒకటి పరిధిలో యోగ ఆంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం డి డి ఓ వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు యోగ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి డి డి ఓ వరప్ర సాద్ యోగాసనాలు వేశారు అదేవిధంగా యోగాసనాలు వేయడం వల్ల కలిగే ఉపయోగాలను సిబ్బందికి తెలియజేశారు. అనంతరం మూడవ సచివాలయం లో ఎస్టీల కొరకు ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపును పరిశీలించారు .

అప్రమత్తతతో మతోన్మాదాన్న ఎదుర్కొందాం

జలదంకి,మే27,ప్రభాతవార్తః ఉగ్రవాద వ్యతిరేకపోరాటాన్ని వదిలేసి వక్రబుద్ధితో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి దేశాన్ని బలహీనపరచాలని చూస్తున్న శక్తులపట్ల అప్రమత్తంగ వుండి అందరం ఐక్యంగ ఎదుర్కోవాలని సిపిఎం జిల్లాకమిటి సభ్యుడు తాళ్ళూరు మాల్యాద్రి పిలుపునిచ్చారు. మండలకేంద్రమైన జలదంకిలో భారత కమ్యునిస్టుపార్టీ ఆద్వర్యంలో మంగళవారం సమైక్యతా యాత్ర నిర్వహిం చారు. నాయకులు రావి మాల్యాద్రి ,మేలంగి ఆంతోని, గడ్డం మాల్యాద్రి, తదితరులు పెద్దసంఖ్యలో హాజరై ఎర్రజండాలు చేబూని ఆర్‌టిసి బస్టాండ్‌నుంచి కెయు రోడ్‌పొడవున ఎస్‌సి కాలనీ వరకు ర్యాలి చేపట్టారు. తిరిగి బస్టాండ్ కూడలికి చేరుకొని మతోన్మాదానికి వ్యతిరేకంగ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈసందర్భంగ తాళ్ళూరు మాట్లాడుతు ప్రధాని మోది చర్యలను ఎండగట్టారు. పహల్గామ్‌టెర్రరిస్ట్ హత్యాకాండకు ప్రతీకారం పేరుతో ఉగ్రవాదుల్ని వదలిపెట్టి బాధితులు, లౌకికవాదులు, మైనారిటీలపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ఉగ్రవాదంపై దాడిపేరుతో దేశ ప్రజానీకానికి ఒక పెద్దఫో చూపించి చివరకు ట్రంప్ ఆజ్జలు పాటించి కాల్పుల విరమణ చేశారని ఎద్దేవచేశారు. కాల్పుల విరమణ ప్రకటనతో అప్రతిష్టపాలైన మోడి ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేసి ప్రజల దృష్టిని మళ్ళించే ప్రయత్నం చేశరని ఆగ్రహించారు. దీనికి తందాన అంటు కొంతమంది రాజకీయ నాయకులు మతతత్వాన్ని రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారని పెదవివిరచారు. మనదేశ సైన్యానికి మతం లేదని దేశరక్షణశాఖ ప్రకటనచేస్తే దానిని పరిగణలోకి తీసుకోకుండ జనసేన అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హిందువులపై దాడి అంటు వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. ఇదిముమ్మాటికి భాద్యతారాహిత్య చర్యని తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికూడ వీటన్నింటికి ఆజ్యం పోస్తున్నదని మాల్యాద్రి ఎండగట్టారు. ఎన్‌డిఎలో భాగస్వామిగ బిజెపి మతోన్మాదానికి వంతపాడుతుప్రాదమికంగ లౌకికపార్టి అయిన తెలుగుదేశంపార్టి పట్టాలు తప్పి పయనిస్తుందని విమర్శించారు. ఇలాంటి కుటిలయత్నాలకు సాగనివ్వకుండ మత సామరస్యం, దేశ సమైఖ్యత, రాజ్యాంగ రక్షణకోసం తెలుగుదేశం, వైసిపి, జనసేన పర్టీల్లోని లౌకిక ప్రజాతంత్ర శక్త

వేమిరెడ్డి దంపతులతో మహానాడుకు తరలిన బుచ్చి నేతలు

బుచ్చి మే 27 ప్రభాతవార్త కడపలో జరిగే మహానాడుకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తరలి వెళ్లారు. వారి వెంట బుచ్చిరెడ్డి పాళెం అర్బన్ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు,మోర్ల మురళీ, వింజం రామానాయుడు, మైనార్టీనాయకులు పఠాన్ మహబూభాషా,దశరద్,శివయ్య, చెంబేటి ప్రసాద్,రహమత్‌భాషా, బెళ్కంమల్లారెడ్డి తదితరులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అర్బన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు మాట్లాడుతు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తోకలిసి మహానాడుకు వెళ్లిన జీవితంలో మరపురాని అనుభూతి నిమిగిల్చిందని అన్నారు.ఈకార్యక్రమంలోకొ డవలూరు నాయకులు చముకులకృష్ణ చైతన్య,ఇందుకూరుపేట నాయకులు తదితరులున్నారు.

కాకాణి కుటుంబ సభ్యులకు పరామర్శ

నెల్లూరు రూరల్, మే 27, ప్రభాతవార్త మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుతో కలిసి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీపర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. నెల్లూరు డైకస్ రోడ్ మంగళవారం కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి పై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసు.. నిలవదని.. వారు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ధైర్యంగా ఉండాలని వారు కుటుంబ సభ్యులకు సూచించారు. గోవర్ధన్ రెడ్డికి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

యోగా అనేది దినచర్యలో ఒక భాగం కావాలి

కోవూరు, మే 27 ప్రభాతవార్త : యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక దినచర్యగా ఉంటేనే మంచిదనియోగా అనేది ఒక భిన్నమైన విధానమని, ఇది ప్రతి వ్యక్తిని మానసికంగా , శారీరకంగా దృఢంగా ఉండేలా చేస్తుందని న్యాయవాది , యోగా గురువు సలీమ్ తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల స్థాయి అధికారులు సచివాలయ ఉద్యోగులకు యోగాపై శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ఈ యోగాపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలనే ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఈ యోగాసనాల పట్ల మండలస్థాయి నుంచి గ్రామస్థాయి,వార్డు స్థాయి వరకుఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని యోగా ఆవశ్యకతను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. యోగా వలన అనేక ఉపయోగాలు కూడా ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు యోగా పట్ల మరింత అవగాహన చేసు కోవాలని ఈ సందర్భంగా ఆయనతెలిపారు.తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవోశ్రీహరిరెడ్డి, ఆయు ర్వేద వైద్యులు గంగాధర్, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు

హెచ్చరించిన ఎస్ఈ

నెల్లూరు, మే27, ప్రభాతవార్త- వైద్యం వినియోగదారుల నుండి ఉద్యోగులపై ఫిర్యాదులు వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ హెచ్చరించారు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్లో జిల్లాలోని ఇంజనీరింగ్ అధికారులు, అకౌంట్స్ విభాగపు అధికారులతో విజయన్ ప్రత్యేక టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ సర్వీసు లను యుద్ధ ప్రాతిపదికన రిలీజ్ చేయాలి. వ్యవసాయ సర్వీసెస్ రిలీజ్‌లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. సిబ్బంది వారికి కేటాయించిన హెడ్ క్వార్టర్స్‌లో ఉండాలని అలా ఉండని వారు వెంటనే హెడ్ క్వార్టర్స్‌లో నివాసం ఉండాలని తెలిపారు. వచ్చే నెల 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర యాప్ ద్వారా విద్యుత్ ఉద్యోగులందరూ రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని అధికారులు వారి పరిధిలోని ఉద్యోగులకు అవగాహన కల్పించాలని తెలియ జేశారు. జిల్లాలో జరిగే యోగ ప్రత్యేక కార్యక్రమంలో విద్యుత్‌ఉద్యోగులందరూ పాలు పంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగి తన వంతుగా ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని, రిజిస్ట్రేషన్లు తప్పనిసరిగా చేసు కోవాలని తెలిపారు. లోఓల్టేజి, ట్రాన్స్‌ఫార్మర్ల సరఫరా, విద్యుత్ పనులు తదితర సమస్యలపై తక్షణమే స్పందించి ప్రజల్లో విద్యుత్ సంస్థపై సంతృప్తి స్థాయినిపెంచాలని తెలిపారు. చెట్ల కొమ్మలు తొలగింపు, లైన్‌మెయిం టెనెన్స్ పనులు చేస్తున్నప్పుడు అధికారులు ప్రత్యక్షంగా అక్కడే ఉండాలని అప్పుడే ప్రజల్లో నమ్మకం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలని సమస్యలు పరిష్కరించడం లేదన్న ఫిర్యాదులు వస్తే కఠినంగా వ్యవహరిస్తానని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ సర్వీసులను యుద్ధ ప్రాతిపదికన రిలీజ్ చేయాలి. వ్యవసాయ సర్వీసెస్ రిలీజ్‌లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. సిబ్బంది వారికి కేటాయించిన హెడ్ క్వార్టర్స్ లోనే ఉండాలని అలా ఉండని వారు వెంటనే హెడ్ క్వార్టర్స్‌లో నివాసం ఉండాలని తెలిపారు. లోఓల్టేజి, ట్రాన్స్‌ఫార్మర్ల సరఫరా, విద్యుత్ పనులు తదితర సమస్యలపై తక్షణమే స్పందించి ప్రజల్లో విద్యుత్ సంస్థపై సంతృప్తి స్థాయిని పెంచాలని తెలిపారు. చెట్ల కొమ్మలు తొలగింపు, లైన్ మెయింటెనెన్స్ పనులు చేస్తున్నప్పుడు అధికారులు ప్రత్యక్షంగా అక్కడే ఉండాలని అప్పుడే ప్రజల్లో నమ్మకం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలని సమస్యలు పరిష్కరించడం లేదన్న ఫిర్యాదులు వస్తే కఠినంగా వ్యవహరిస్తారని తెలిపారు.

ప్రజా ప్రతినిధులతో కలిసి మహానాడుకు తరలిన ఎమ్మెల్యే



వింజమూరు, మే 27, ప్రభాతవార్త తెలుగు దేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా కడపలో చేపట్టిన మహానాడు కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, టీడీపీ శ్రేణులు వివిధ వాహనాల్లో కడపకు మంగళవారం ఉదయం తరలివెళ్లారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పండుగ వాతావరణంలో ఎంతో కోలాహలంగా తెలుగుదేశం జెండాను ఊపి ప్రారంభించారు. నాయకులందరితో కరచాలనం చేస్తూ వాహనాలలో బయలుదేరారు. కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి వింజమూరుకు చేరుకోగా ఆయనకు సాదరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు టీడీపీ శ్రేణులతో కలిసి ర్యాలీగా బయలుదేరివెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ టీడీపీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఎవరికైనా చిన్నఇబ్బంది కలిగిన తోటి వారు సహాయం అందించాలన్నారు. సమస్య పెద్దదైతే పార్టీ కార్యాలయానికి సమాచారం అందించి సహాయం అందుకోవాలని తెలిపారు. మూడు రోజులు జరిగే పసుపు పండుగను విజ యవంతం చేయాలని కోరారు. మాజీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మెట్టుకూరు చిరంజీవి, జిల్లా కార్య నిర్వహఖ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, 8 మండలాల కన్వీనర్లు ముఖ్య నేతలు, టీడీపీ శ్రేణులు, కార్య కర్తలు, అభిమానులు ఉన్నారు.

కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి నారా లోకేష్ ఆత్మీయ పలకరింపు

-మరో రెండు రోజులు పూర్తిస్థాయిలో పని చేయాలని సూచన

నెల్లూరు రూరల్, మే 27, ప్రభాతవార్త కడప సమీపంలో జరుగుతున్న టీడీపీ మహానాడు భోజన ఏర్పాట్ల కమిటీ సభ్యుడిగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిని రాష్ట్ర విద్య, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆత్మీయంగా పలకరించారు. గత కొన్ని రోజులుగా ఏర్పాట్లకు సంబంధించి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పూర్తిస్థాయిలో మహానాడు ప్రాంగణంలోనే ఉంటూ పార్టీ తనపై పెట్టిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తున్నారు.

లింగ నిర్ధారణ చేస్తే శిక్ష తప్పదు



నెల్లూరు, మే27, ప్రభాతవార్త-వైద్యం లింగ నిర్ధారణ చేస్తే చట్టరీత్య నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వంగల సుజాత హెచ్చరించారు. మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎండీతో కార్యాలయంలోని డీఎంహెచ్‌ఓ ఛాంబర్లో సుజాత ఆధ్వర్యంలో పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం(పీసీపీఎన్‌డీటీ యాక్ట్) జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా స్థాయి సలహా సంఘం యొక్క సభ్యులు ఏకగ్రీవ బి.హెచ్, కిరణ్ ని చైర్ పర్సన్‌గా ఎన్నుకున్నారు. జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ అమలుపై సమీక్షించడమైంది. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ జిల్లాలోని నిర్వాహఖులు వైద్యుల రెఫరల్ స్లిప్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ స్కానింగ్ పడకూడదని, వారు వైద్యం చేస్తున్న గర్భిణీ స్త్రీలకు కూడా సెల్ఫ్ రెఫరల్ స్లిప్ తప్పని ముఖ్యంగా ఆర్ ఎంపీలు స్కానింగ్ పరీక్షలకు రెఫరల్ చేయకూడదని ఆదేశించారు. ఉల్లంఘిస్తే స్కానింగ్ కేంద్రాల నిర్వహకులు, ఆర్ఎంపీలపై చట్ట పరంగాచర్యలు తీసుకుంటామన్నారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహఖులు చట్టంకు లోబడి కేంద్రాలు నిర్వహించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదు, నియమనిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫాం సరిగా నమోదు చేయాలని, ఇతర స్పెషాలిటీ వైద్యులు సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని, వారు ఇతర స్కాన్లు చేసిన వివరాలు, మొక రిజిస్టర్ పెట్టి నమోదు చేయాలని, గర్భిణీ స్త్రీ వివరాలను చేసిన రిజిస్టర్, ఫాంఎఫ్‌లు అధికారులు తనిఖీ కొరకు రెండు సంచవలెను. జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై నెలకి 10 డెకాయ్ ఆపరేషన్ కమిటీ తీర్మానించారు. గర్భస్థ పింగ లింగ నిర్ధారణ నిషేధ చట్టం జిల్లా స్థాయి సలహా సర్పన్దా సీహెచ్ కిరణ్ మాట్లాడుతూ ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 సర్వేలో పుట్టినప్పుడు 1000 బాలురకు 1011 బాలికలు ఉన్నప్పటికి జిల్లాలో బ్రూణ హత్యలు పూర్తిగా ఆ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆడ పిల్లల పుట్టుక ఆవశ్యకతపై విస్తృత అవదాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ హెచ్ఓడీ డాక్టర్ సర్ధార్ సుల్దానా, డీఐఓ డాక్టర్ ఉమామహేశ్వరి, డివిజనల్ డాక్టర్ పీఎల్ దయాకర్, డీపీఆర్ఓ సదారావు, డెమో కే.కనకరత్నం, ఎన్‌జీ కవితరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

బస్సు షెల్టర్ల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించండి : కమిషనర్ వై.ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్,మే 27 ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ మంగళవారం స్థానిక 38వ డివిజన్ టెక్కే మిట్ట ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న నూతన డ్రైను కాలువల నిర్మాణం పనులను తనిఖీ చేశారు. నిర్మాణ పనులను అత్యంత నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్థానిక మద్రాస్ బస్టాండ్ కూరగాయల మార్కెట్ సమీపంలోని అన్నా క్యాంటీన్ కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. సమీపంలోని ఏసీ బస్ షెల్టర్ ను కమిషనర్ సందర్శించి, దాని నిర్వహణ తీరును పరిశీలించారు. క్రమం తప్పకుండా సంబంధిత సచివాలయం కార్యదర్శులు బస్సు షెల్టర్ నిర్వాహణ, ప్రాంగణం సమీపంలో పారిశుధ్య పనులను పర్యవేక్షించాలన్నారు. రెడ్ క్రాస్ సమీపంలోని పద్మభూషణం గుర్రం జాషువా ప్రజా గ్రంథాలయాన్ని కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ ను గ్రంథాలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. పర్యటనలో భాగంగా స్థానిక 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్ ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. అన్ని ప్రధాన మార్గాలతో పాటు వీధులలో కూడా రోడ్డు ఆక్రమణలు జరగకుండా సంబంధిత సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ మాజీ మేయర్ భానుశ్రీ, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

జొన్నవాడ కామాక్షితాయి హుండి లెక్కింపు

బుచ్చి మే 27 ప్రభాతవార్త పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీ మల్లికార్జున స్వామి, కామా క్షి తాయి హుండి లెక్కింపు ను మంగళవారం నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారులు, బ్రహ్మోత్సవ కమిటి ,దేవస్థాన కార్యనిర్వహణాధికారి సమక్షంలో హుండి లెక్కింపు నిర్వహించారు. 08-5-2025 నుండి 27-5-25 వరకు 20 రోజులకు గాను శ్రీవార్ల హుండి లెక్కింపు ద్వారా ఆదాయం 13,82,435 రూపాయాలు వచ్చినట్లు తెలిపారు.26-03-25 నుండి 27-5-25 వరకు 63 రోజులకు అన్నప్రసాద హుండి ద్వారా 1,95,082 రూపాయాలు భక్తులు శ్రీవార్ల హుండి ద్వారా సమర్పించారు. బంగారు వస్తువులు 112 గ్రాములు, వెండివస్తువులు 24గ్రాములు, యూఏఈ దిరామ్స్ 10 సమర్పించారు. ఉత్సవ కమీటి చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, దేవస్థాన సహాయ కమీషనర్,కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి, ఉత్సవ కమీటి సభ్యులు పర్యవేక్షణాధికారిగా ఎన్ శ్రీదర్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి రామలింగేశ్వరస్వామి, జొన్నవాడ గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య పూడిపర్తి గ్రామం,స్థానిక పిజిబి బ్యాంకు అధికారులు ఆలయ సిబ్బంది ఎస్ సుబ్బారాయుడు, ఆధ్వర్యంలో స్టేట్‌బ్యాంకు ఆఫ్ఇండియా రిటైర్డ్‌ఉద్యోగులు రెవిన్యూఅధికారులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రశ్నించేవారి గొంతు నొక్కేలా కూటమి ప్రభుత్వ పాలన

మాజీ ఎమ్మెల్యే మేకపాటి

ఆత్మకూరు,మే27,ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం వారు అమలు చేస్తామన్న పథకాలు, చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతు నొక్కేలా వారి పాలన సాగుతోదని ఇది ప్రతిపక్ష పార్టీ జిల్లా అధ్యక్షుల మొదలు సామాన్యుడి వర కు కొనసాగుతుందని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే కావాలనే ఇరికించారని కావాలనే అరెస్ట్ చేయించారన్నారు. ప్రభుత్వం ఏర్పడక ముందు ఎన్నో హామీలను కూటమి ప్రభుత్వ పెద్దలు సంవత్సర పాలనలో వాటిని అమలు చేయలేక ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై ఇలా అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తోందన్నారు. ప్రజా క్షేత్రంలో బలమున్న నాయకులను అరెస్ట్ చేసి రాష్ట్రంలో వారు కోరుకున్న విధంగా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నా రన్నారు. ఎన్ని కేసులు పెట్టినా వైఎస్ఆర్‌సిపి భయపడేది లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తామంతా అండగా ఉంటామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న వన్ని ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే చేసిన ప్రతి దానికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన రోజు వస్తుందన్నారు.

షుగర్ ఫ్యాక్టరీ పరికరాలకు భద్రత ఉందా..?

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ (ఫైల్‌ఫొటో)

కోవూరు, మే 27 ప్రభాతవార్త : కోవూరు మండలంలోనే కాక జిల్లాలోనే ఏకైకంగా సహకార రంగంలో ఉన్న కోవూరు సహకార పంచధార కర్మాగారం గతంలో రెండుసార్లు జాతీయ స్థాయిలో కూడా అవార్డు సాధించింది. షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని బుచ్చి ,ఇందుకూరుపేట, సంగం, కోవూరు, విడవలూరు మండలాల చెరుకు రైతులకు ఇది ఒక వరప్రసాదినిగా వెలుగు వెలిగింది. ఎంతో మంది రైతులు ఈ షుగర్ ఫ్యాక్టరీ వలన అభివృద్ధిలోకి రావడం జరిగింది. తర్వాత ఫ్యాక్టరీకి పాలకవర్గం లేక అధికారుల చేతికి రావడంతో ఫ్యాక్టరీ పరిస్థితి రోజురోజుకూ దారుణంగా మారింది. ఈ నేపథ్యంలో గత 13 సంవత్సరాలుగా షుగర్ ఫ్యాక్టరీ పూర్తిగా మూసివేయడం జరిగింది. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఈ ఫ్యాక్టరీని ఎన్నికల అస్త్రంగా వాడుకున్నారే తప్ప దీనిని ఎవరూ అబివృద్ధిలోకి తెచ్చిన దాఖలాలు లేవు.

షుగర్ ఫ్యాక్టరీ పరికరాలకు భద్రత ఈ ఫ్యాక్టరీలో ఎంతో విలువైన యంత్ర పరికరాలు ఉన్నా వాటిపై భద్రతకు సంబంధించి సెక్యురిటీని ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. ఫలితంగా రాత్రి వేళల్లో దర్జాగా కొన్ని యంత్ర పరికరాలు నల్ల బజారుకు తరలుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీకి పూర్తిస్థాయిలో సెక్యురిటీని ఏర్పాటు చేసిన దాఖలాలు లేవపోవడంతో పలువురు యథేచ్ఛగా రాత్రి వేళల్లో ఫ్యాక్టరీలోకి వచ్చి దర్జాగా తమకు కావాల్సిన వస్తువులను తీసుకుపోతున్నా అధికారుల్లో మాత్రం ఇసుమంతైనా స్పందన లేదు. ఒకప్పుడు జాతీయ స్థాయిలో అవార్డు సాధించిన ఈ ఫ్యాక్టరీ ప్రస్తుతం ఒక ఐకాన్‌గా ఈ ప్రాంతంలో నిలిచిపోయింది. ఈ ఫ్యాక్టరీ ఆవరణంలో లక్షలాది రూపాయలు విలువ చేసే యంత్ర పరికరాలు ఉన్నాయి. 15 సంవత్సరాల క్రితం కోట్లది రూపాయలు వ్యయం చేసి ఈ ఫ్యాక్టరీని ఆధునకరించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ ఫ్యాక్టరీకి భద్రత కల్పించలేకపోతే ఎంతో విలువైన యంత్ర పరికరాలు యథేచ్ఛగా నల్ల బజారుకు తరలడం ఖాయం. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

రాయితీతో సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోండి

విద్యుత్ చార్జీలను తగ్గించుకోండి : కమిషనర్ వై.ఓ నందన్



నెల్లూరు కార్పొరేషన్,మే 27 ప్రభాతవార్త: సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజలందరూ అవగాహన పెంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో విద్యుత్ శాఖ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో విజన్ 2047, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని, సామాన్య ప్రజలకు కరెంటు బిల్లు తగ్గించుకోడానికి సోలార్ సూర్యఘర్ బిజిలీ యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఒక కిలో వాట్ విద్యుత్ ఉత్పత్తి సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని అందులో 30% సబ్సిడీ లభిస్తుందని వివరించారు. మిగిలిన మొత్తంలో 90 శాతానికి బ్యాంకు ఋణసదుపాయము ఇస్తుందని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తప్పనిసరిగా తమ సొంత గృహాలకు సోలార్ విద్యుత్ ప్యానెళ్లను అమర్చుకొని, పథకం విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కమిషనర్ ఆకాంక్షించారు. వేసవికాలంలో సోలార్ పలకలు ఇంటిపై ఏర్పాటు చేసుకున్నందు వల్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు ఇళ్లు కూడా చల్లగా ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం బయట మార్కెట్లో విద్యుత్తును యూనిట్ ధర ఎక్కువ రేటుతో కొని వినియోగదారులకు ఇస్తున్నామని, అదే సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకుంటే ఇంటికి సరిపడా విద్యుత్ ను వాడుకుని మిగిలింది గ్రిడ్ కు పంపించవచ్చని తెలిపారు. 25 సంవత్సరాల గ్యారంటీతో ఈ సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐదు సంవత్సరాలలో మీరు పెట్టే పెట్టుబడి మీకు పూర్తిగా వస్తుందని మిగిలిన 20 సంవత్సరాలు విద్యుత్తును ఉచితంగా వాడుకోవచ్చు అని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో సోలార్ విద్యుత్ ప్రదర్శనను త్వరలో ఏర్పాటు చేసి ప్రజలకు, ఉద్యోగులకు అవగాహన కల్పించనున్నామని, అదేవిధంగా సచివాలయాల వారీగా అవగాహన సదస్సులను నిర్వహించి లబ్దిదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని కమిషనర్ సూచించారు.విద్యుత్ శాఖ ఎస్.ఈ విజయన్, ఈ.ఈశ్రీధర్, నెల్లూరునగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్‌రావు, ఈ.ఈ లు శేషగిరిరావు, రహంతు జానీ, డి.ఈ హిదాయతుల్లా, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

పన్నుల మార్పు సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించండి

- కమిషనర్ వై.ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్,మే 27 ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో టాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ అధికారులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. రెవెన్యూ సెక్షన్ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన